News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in


సంపుటి : 02 | సంచిక :195 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 31, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# బీఆర్ఎస్ అంతు చూస్తం

## వాళ్ల అరాచకాలు మేం మర్చిపోలె
## కేసీఆర్ కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల తీరును ఆ పార్టీల కార్యకర్తలు అర్థం చేసుకోవాలని సూచన
- హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని విమర్శ
- అసదుద్దీన్ ఒవైసీకి రేవంత్ రెడ్డి భయపడ్డారని ఎద్దేవా



బీఆర్ఎస్ ప్రభుత్వం తనపై 109 కేసులు పెట్టిందని, రెండుసార్లు జైలుకు పంపిందని, కేసీఆర్ కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నాగోల్‌లో నిర్వహించిన బీజేపీ వర్క్ షాప్‌నకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీ కోసం పని చేసే వారిని కాంగ్రెస్, బీఆర్ఎస్ గుర్తించవన్నారు. ఆ పార్టీల తీరును కార్యకర్తలు అర్థం చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. అందరికీ రుణమాఫీ చేయలేదని, ఈ అంశంపై అంతా చర్చ సాగుతోందన్నారు. అందుకే హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని ఆరోపించారు. ఒవైసీ విద్యా సంస్థల విషయంలో మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల టార్గెట్ తామేనని... అందుకే ఆ రెండు పార్టీలు మీరు బీజేపీతో కలిసిపోయారంటే మీరు బీజేపీతో కలిసిపోయారంటూ పరస్పరం ఆరోపణలు గుప్పించుకుంటున్నాయన్నారు. మద్యం పాలసీ కేసులో జైల్లో ఉన్న కవితకు బెయిల్ రావడానికి బీజేపీయే కారణమని కాంగ్రెస్ చెబుతోందని, కానీ వ్యక్తులు, ప్రభుత్వాలు ఇచ్చే సూచనలతో కోర్టులు తీర్పులు ఇవ్వవని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ కలవడం పక్కా అని జోస్యం చెప్పారు. ఓబీసీని దేశ ప్రధానిగా

వివరాలు 2లో..

# ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం అవుతారు

## రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య



- నల్గొండ ప్రజల ఆశీస్సులతో ఉత్తమ్ మంత్రి అయ్యారన్న రాజగోపాల్ రెడ్డి
- మున్ముందు ముఖ్యమంత్రి అవుతారని వ్యాఖ్య
- తన నాలుకపై పుట్టుమచ్చలు ఉన్నాయని, చెప్పింది జరుగుతుందన్న ఎమ్మెల్యే

వివరాలు 2లో..

# ఖర్గే గారూ... తెలంగాణ ప్రభుత్వానికీ సలహా ఇవ్వండి



- ఇంటిని కూల్చి నిరాశ్రయులుగా చేయడం అమానవీయమని గతంలో ఖర్గే ట్వీట్
- తెలంగాణలో ఇప్పుడు అలానే జరుగుతోందంటూ కేటీఆర్ ట్వీట్
- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలకాలంటూ ఖర్గేకు సూచన

వివరాలు 2లో..



# పర్యాటకానికి సొబగులు

- ఆధ్యాత్మిక, ప్రకృతి, హెల్త్ టూరిజంపై విడివిడిగా కార్యాచరణ
- తితిదే తరహాలో యాదగిరిగుట్టకు ఆలయ బోర్డు
- ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో హెల్త్ హబ్
- హైదరాబాద్ వెలుపల వెయ్యి ఎకరాల్లో మరో జూ పార్క్
- అనంతగిరిలో ప్రకృతి వైద్య కేంద్రం.. రామప్ప ఆకృతిలో కీసర ఆలయం
- 'స్పీడ్' ప్రాజెక్టుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కొత్త విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆధ్యాత్మిక, ప్రకృతి, ఆరోగ్య విభాగాల్లో పర్యాటకం అభివృద్ధికి విడివిడిగా పాలసీలను తయారు చేయాలని స్పష్టం చేశారు. పర్యాటకంలో ముందంజలో ఉన్న ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలుసుకుని.. వాటిలో మెరుగైనవి అనుసరించాలని సూచించారు. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) సమీక్షలో భాగంగా పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డిలతో కలిసి శుక్రవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి

# బంగాళాఖాతంలో రాగల 36 గంటల్లో వాయుగుండం

- వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం
- అల్పపీడనం మరింత బలపడిందన్న ఐఎండీ
- ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో ఏపీలో మోస్తరు నుంచి భారీ వర్షాలు

వివరాలు 2లో..





# బాలికల వసతిగృహంలో రహస్య కెమెరాలు?

## తీవ్ర ఆందోళనలో విద్యార్థినులు, తల్లిదండ్రులు
## విచారణకు ఆదేశించిన సీఎం
## కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు కళాశాలలో తీవ్ర ఉద్రిక్తత

బాలికల వసతిగృహంలో రహస్య కెమెరాలు ఏర్పాటుచేసి వీడియోలు తీశారన్న సమాచారం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గురువారం రాత్రి నుంచి విద్యార్థినులు కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారు. రహస్య కెమెరాలను కనిపెట్టేవరకూ తాము వసతిగృహంలోకి వెళ్లలేమంటూ బైఠాయించి ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత తలెత్తింది. యాజమాన్యం సరిగా స్పందించలేదని విద్యార్థినులు, తల్లిదండ్రులు తీవ్రస్థాయిలో నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిపై స్పందించి... విచారణకు ఆదేశించారు. ఒక మహిళా సీఐ ఆధ్వర్యంలో సాంకేతిక బృందాన్ని నియమించి విచారణకు ఆదేశించారు. విద్యార్థినుల ఫిర్యాదు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్ పద్మావతిపై చర్యలకు ఆదేశించారు. మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధర్ కళాశాలకు వెళ్లి,

వివరాలు 2లో..



# రాజధాని నిధుల భారం రాష్ట్రంపై పడదు

- ప్రత్యేక ప్యాకేజీలోనే ఆ నిధులు
- రాష్ట్ర వాటా 10 శాతమూ కేంద్రమే భరిస్తుంది
- పోలవరానికి రూ.12,157 కోట్లు అడ్వాన్సుగా ఇస్తారు
- తొలుత వర్క్స్ పెండింగ్ బిల్లులు చెల్లిస్తాం
- ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్

వివరాలు 2లో..



# వైసీపీకి గుడ్ బై చెప్పుతున్నారా?...

## ఆర్ కృష్ణయ్య ఏమన్నారు?



- వైసీపీకి రాజీనామా చేసిన మోపిదేవి, బీద మస్తాన్ రావు
- ఆర్. కృష్ణయ్య కూడా పార్టీని వీడుతున్నారంటూ ప్రచారం
- వైసీపీని వీడే ప్రసక్తే లేదన్న కృష్ణయ్య

వివరాలు 2లో..

# టార్గెట్ కాంగ్రెస్..

## మళ్లీ జనంలోకి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

- రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టే యోచన
- త్వరలోనే జిల్లాల పర్యటనకు కేసీఆర్
- అధినేత పర్యటన వార్తలతో కేడర్‌లో ఉత్సాహం



బీఆర్ఎస్ అధినేత కేసీఆ ర్ మరోమారు ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వల్ల రైతులు పూర్తిస్థాయిలో లబ్ధి పొందలేకపోయారని భావిస్తున్న కేసీఆర్.. ప్రజల్లోకి వెళ్లి రేవంత్ ప్రభు త్వాన్ని ఎండగట్టనున్న ట్టు తెలుస్తోంది. అంతేకా దు,

వివరాలు 2లో..

# బాలికల వసతిగృహంలో రహస్య కెమెరాలు?

- మొదటి పేజి తరువాయి

పరిస్థితిని సమీక్షించారు.

## వార్డెన్, సూపరింటెండెంట్‌కు చెప్పినా..

గుడ్లవల్లేరులోని ఎస్ఆర్‌జీ ఇంజినీరింగ్ కళాశాల బాలికల వసతిగృహంలోని స్నానాల గదుల్లో రహస్య కెమెరాలు పెట్టి వీడియోలు తీస్తున్నట్లు ప్రచారం జరిగింది. దీనిపై మూడురోజుల క్రితం కొందరు విద్యార్థినులు వార్డెన్ పద్మావతికి ఫిర్యాదుచేశారు. వారిపైనే ఆమె కేకలు వేయడంతో చేసేదేమీ లేక మౌనంగా ఉండిపోయారు. ఈ వ్యవహారం విద్యార్థుల్లో ప్రచారం జరిగి.. బయటకు పొక్కి, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమైంది. గురువారం కొందరు విద్యార్థులు కళాశాల సూపరింటెండెంట్ రవీంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. నాలుగో సంవత్సరం విద్యార్థి.. అదే కళాశాలలో మరో విద్యార్థిని ప్రేమలో ఉన్నారని.. వారి ద్వారా విషయం తెలిసిందని చెప్పారు. ఆయన వారిద్దరినీ పిలిచి సెల్‌ఫోన్లు పరిశీలించి, చిన్న విషయంగా భావించి పంపేశారు.

## అర్ధరాత్రి వరకు నిరసన

దీనిపై తీవ్రంగా కలత చెందిన విద్యార్థినులు గురువారం రాత్రి పది గంటలకు వసతిగృహం నుంచి బయటకు వచ్చారు. కొందరు తల్లిదండ్రులు అక్కడికి చేరుకుని ఆరాతీశారు. అనంతరం అందరూ అక్కడే ఆందోళనకు దిగారు. రాత్రి 11 గంటలకు గుడ్లవల్లేరు ఎస్ఐ, గుడివాడ రూరల్ సీఐ అక్కడికి చేరుకున్నారు. వీడియోలపై విద్యార్థినులు వారికి ఫిర్యాదుచేశారు. దీంతో ఆరోపణలు వచ్చిన ఇద్దరి సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు తీసుకుని పదిమంది విద్యార్థుల సమక్షంలో పరిశీలించారు. వాటిలో వీడియోలేమీ లేవని గుర్తించారు. వారిద్దరి మధ్య జరిగిన చాటింగ్, స్క్రీన్‌షాట్లు లభించాయి. ఇదే విషయం విద్యార్థులకు తెలిపారు. కానీ విద్యార్థులు సంతృప్తి చెందలేదు. స్నానాలగదుల్లో రహస్య కెమెరాలు ఉన్నాయని, 300 వీడియోలు బయటకు వెళ్లాయని ఫిర్యాదుచేశారు. విద్యార్థుల ఆందోళన చినికిచినికి గాలివానగా మారింది. అర్ధరాత్రి వరకు నిరసన కొనసాగించారు.

## పోలీసుల్ని నిలదీస్తున్న విద్యార్థినులు

### కమిటీ ఏర్పాటు

ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. ఒక సాంకేతిక బృందంతో కమిటీ ఏర్పాటుచేశారు. ఆరోపణలు వచ్చిన విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థినిని యాజమాన్యం అదుపులో ఉంచారు. వారివద్ద ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. గుడివాడ సీసీఎస్ సీఐ రమణమ్మ, సాంకేతిక విభాగం ఎస్ఐ మాధురి, మరో ముగ్గురు కానిస్టేబుళ్లతో కమిటీ వేశారు. ఈ కమిటీ విచారణ చేసి నివేదిక ఇస్తుందని.. దోషులపై కఠినచర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. విద్యార్థినుల ఫిర్యాదుపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్ పద్మావతిని సస్పెండ్ చేయాలని కళాశాల యాజమాన్యాన్ని ఆయన ఆదేశించారు.

## ధ్రువీకరిస్తేనే ఉండగలం

తాము వసతిగృహంలోకి వెళ్లలేమని, అక్కడ రహస్య కెమెరాలు లేవని ధ్రువీకరిస్తేనే వెళ్తామని విద్యార్థినులు బయటే ఉండిపోయారు. దీంతో బాంబుస్క్వాడ్, ఎలక్ట్రానిక్ పరికరాలను గుర్తించే పరికరాలతో సోదాలు చేశారు. నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్షన్ అనే విధానంలో పరిశీలిస్తామని ఎస్పీ చెప్పారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించి సమగ్ర విచారణకు ఉన్నతాధికారులను ఆదేశించారు.

## ఆందోళన ఉద్రిక్తం

కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ చేసిన ప్రకటనతో శుక్రవారం ఉదయం నుంచి ఆందోళన మరింత ఉద్రిక్తంగా మారింది. రహస్య కెమెరాలు లేవంటూ మీడియాకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థినులు, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థినులు.. విచారణ లేకుండా ఎలా ప్రకటన చేస్తారని నిరసనకు దిగారు. మధ్యాహ్నం అక్కడికి వచ్చిన ఎస్పీ గంగాధర్‌ను నిలదీశారు. విచారణ, పరిశీలన చేయకుండా.. కెమెరాలు లేవని ఎలా ప్రకటించారని విద్యార్థినులు మూకుమ్మడిగా విరుచుకుపడ్డారు. దీంతో ఆయన మౌనం దాల్చారు. విద్యార్థినుల వసతిగృహంలో రహస్య కెమెరాలు పెట్టినట్లు ప్రచారం చేసినవారిలో గుడివాడకు చెందిన ఓ వైకాపా నేత అనుచరుడి తనయుడు ఉన్నట్లు తెలుస్తోంది. వారిని కాపాడేందుకు అంతా సర్దుబాటు చేశారనీ.. తాము ముందే వార్డెన్ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని విద్యార్థినులు ఆరోపించారు.

## సీఎం చంద్రబాబు సీరియస్

ఈ మొత్తం వ్యవహారంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. దీనిపై కఠినచర్యలు తీసుకోవాలంటూ.. విచారణకు ఆదేశించారు. దీంతో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీ అక్కడికి చేరుకుని, విద్యార్థినులను శాంతింపజేసేందుకు ప్రయత్నించారు.

## గుడ్లవల్లేరుకు జేఎన్‌టీయూ(కే) విచారణ కమిటీ

కాకినాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: గుడ్లవల్లేరు కళాశాల ఘటనపై వాస్తవాలు తేల్చేందుకు జేఎన్‌టీయూ(కే) ఉన్నతస్థాయి విచారణ కమిటీని నియమించింది. వర్సిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, ఎంపవర్‌మెంట్ ఆఫ్ విమెన్ అండ్ గ్రీవెన్సెస్ (ఈఓడబ్ల్యూజీ) ఇన్‌ఛార్జి డైరెక్టర్ యు.వి.రత్నకుమారి, ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఎ.ఎస్.ఎన్.చక్రవర్తిలతో ఏర్పాటుచేసిన కమిటీ శుక్రవారం గుడ్లవల్లేరు చేరుకుందని రవీంద్రనాథ్ తెలిపారు. అక్కడే విద్యార్థులతో పాటు.. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు కె.కృష్ణప్రసాద్, వర్ల కుమారరాజా, యార్లగడ్డ వెంకట్రావు, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధర్‌లతో చర్చించారని వెల్లడించారు.

# రాజధాని నిధుల భారం రాష్ట్రంపై పడదు

'రాజధాని అమరావతికి కేంద్రం సాకి (మూలధన వ్యయంగా ఇచ్చే నిధులు) కింద ఇస్తున్న నిధుల భారం రాష్ట్రంపై పడబోదు. 50 ఏళ్ల తర్వాత తీర్చే రుణమే ఇది. రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ కింద ఈ నిధులు ఇస్తోంది. కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం భరించే విధానంలో ఇవి వస్తున్నాయి. రాష్ట్రం భరించాల్సిన 10 శాతం నిధులూ కేంద్రమే వేరే నిధుల నుంచి సర్దుబాటు చేస్తోంది' అని రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ చెప్పారు. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 15,000 కోట్ల నిధులు ఇలా రాష్ట్రానికి రానున్నాయి. పోలవరానికి ఇవ్వబోయే రూ. 12,157 కోట్లు అడ్వాన్సుగా ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ ఏడాది రూ. 6,000 కోట్లు అడ్వాన్సుగా వస్తాయి. గతంలో పోలవరం ప్రాజెక్టులో పని చేసి తొలుత రాష్ట్రం ఆ బిల్లులు చెల్లిస్తే ఆనక కేంద్రం రీయింబర్సు (తిరిగి చెల్లింపు) చేసేది. ఇప్పుడు అడ్వాన్సుగా ఆ నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది' అని ఆయన వివరించారు. వెలగపూడి సచివాలయంలో గురువారం పీయూష్ కుమార్ కొద్దిమంది విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు ఏం చేయబోతున్నారో వివరించారు. ఆయన చెప్పిన అంశాలివి..

ప్రస్తుతం కేంద్రం మూలధన వ్యయం కింద ఇస్తున్న నిధులతో పనులు ప్రారంభిస్తాం. సాకీ కింద మరిన్ని నిధులు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాటిని అభివృద్ధి పనులకు వెచ్చిస్తూ ఆదాయం సృష్టిస్తాం. రాష్ట్ర ఆదాయాన్ని పెంచే ఇతర మార్గాలూ అన్వేషించాం. వాటన్నింటికీ ఇప్పుడు వెల్లడించలేం. ఒకవైపు రాబడి పెంచుతూ మరోవైపు అనవసర ఖర్చులు తగ్గించనున్నాం. ఎక్కడా వృథా వ్యయం చేయబోం. గత ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషవలయంలా మారిపోయింది. అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేస్తూ పరిస్థితులను చక్కదిద్దుతాం.

రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు రూ. 1.30 లక్షల కోట్లు ఉన్నాయి. కేంద్రం నుంచి వచ్చే నిధులు, వేస్ అండ్ మీన్స్, సొంత రాబడి కలిపి తొలుత వర్క్స్ పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తాం. రెవెన్యూ పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు మరికొంత సమయం పడుతుంది. మధ్యమధ్యలో సర్దుబాటు చేసుకుంటూ అవీ చెల్లిస్తాం. అన్ని బిల్లులకు వచ్చే ఏడాది వరకు సమయం పట్టవచ్చు.

కేంద్ర ప్రాయోజిత పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు వస్తాయి. ఆ ప్రయత్నాల్లోనే ఉన్నాం. కేంద్ర పథకాలను రాష్ట్రంలో ఎన్ని అభివృద్ధి పనులకు అనుసంధానం చేయవచ్చో పరిశీలిస్తున్నాం.

రాష్ట్రంలో విదేశీ సాయంతో చేపట్టే ప్రాజెక్టులు ఎన్నో ఉన్నా వాటికి రుణం తీసుకునే విషయం ఆలోచిస్తున్నాం. వడ్డీ ధరలు ఎక్కువగా ఉంటున్నాయి. పైగా డాలర్ మారకం ప్రభావమూ పడుతోంది. దేశీయంగా తక్కువ వడ్డీకి రుణాలు పొందే అవకాశం ఉంటే ఆ విదేశీ రుణాలకు ఎక్కువ వడ్డీకి తీసుకోవడం ఎందుకు? గతంలో యూనివర్సిటీలు, వివిధ బోర్డులు, ఇతరత్రా సంస్థల నుంచి డిపాజిట్లను రాష్ట్ర ఫైనాన్షియల్ సర్వీసు కార్పొరేషన్ సమీకరించింది. ఆ నిధులను తిరిగి ఆ సంస్థలకు చెల్లించడం తక్షణమే సాధ్యం కాదు. 2033 వరకు ఆ నిధులను వాడుకుంటూ వడ్డీ చెల్లించేలా ఆ సంస్థ సమీకరించింది. ఆ మొత్తాలు వెనక్కు ఇవ్వడం సులభమయ్యే పని కాదు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నికరంగా బహిరంగ మార్కెట్ రుణం రూ. 56,000 కోట్లు వచ్చే అవకాశం ఉంది. అవి కాక విద్యుత్తు సంస్కరణలు అమలు చేసినందున కేంద్రం మరో 0.5 శాతం రుణం ఇవ్వబోతోంది. ఆ రూపేణా మరో రూ. 8,000 కోట్లు త్వరలో రానున్నాయి. ఆర్థికశాఖలో సంస్కరణలు చేపడతాం. సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇప్పిస్తాం. ఆర్థికశాఖ సిబ్బందితో పాటు కన్సల్టెన్సీల సేవలూ అవసరమే.

కార్పొరేషన్ల రుణాలను ప్రభుత్వం ఉపయోగించుకోదు. ఆయా కార్పొరేషన్లు వాటికి అవసరమైతే రుణాలు తీసుకుంటాయి. అవి ఖర్చు చేసుకుంటాయి. గతంలో తప్పిదాలను మేం చేయబోము. రుణాలు తీసుకువచ్చి పథకాలకు ఇవ్వబోం.

# వైసీపీకి గుడ్ బై చెపుతున్నారా?...

వైసీపీకి, ఆ పార్టీ రాజ్యసభ సభ్యత్వాలకు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వీరు టీడీపీ తీర్థం పుచ్చుకోబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. తెలంగాణకు చెందిన బీసీ సంఘం నేత ఆర్. కృష్ణయ్య కూడా వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ఆయన కూడా వైసీపీకి గుడ్ బై చెపుతారనే ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... పదవులు, ఆర్థిక అవసరాల కోసమే కొందరు వైసీపీని వీడుతున్నారని... వాళ్ల మాదిరి తాను పార్టీ మారే ప్రసక్తే లేదని చెప్పారు. జగన్ తనను గౌరవించారని... అందుకే తొలి నుంచి ఆయనకు మద్దతుగా ఉన్నానని అన్నారు. బీసీల కోసం కొట్లాడమనే ఆయన తనను రాజ్యసభకు పంపించారని చెప్పారు. తాను చివరి వరకు వైసీపీలోనే ఉండి బీసీల కోసం కొట్లాడతానని చెప్పారు. సొంత వ్యాపారాలు, స్వప్రయోజనాల కోసం కొందరు పార్టీలు మారుతుంటారని... వారి మాదిరి పార్టీలు మారాల్సిన అవసరం తనకు లేదని కృష్ణయ్య అన్నారు. తన బీసీ సంఘమే తనకు పార్టీ అని చెప్పారు.

# అడవుల్లో అడుగుపెడితే అదే ఆఖరిరోజు

అడవుల్లో కలప దొంగలు అడుగు పెడితే అదే వారికి చివరిరోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లర్ల ఆటలు ఇక సాగవన్నారు. అడవుల సంరక్షణకు డ్రోన్లను వినియోగిస్తామని చెప్పారు. స్మగ్లర్లకన్నా ముందే అవి అడవుల్లో ఉంటాయన్నారు. వన మహోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం గుంటూరు జిల్లా మంగళగిరిలోని అటవీ శాఖ ఎకో పార్కులో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మొక్కలు నాటారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ శ్రీశైలం-సాగర్ మధ్య దేశంలోనే అతి పెద్ద పులుల సంరక్షణ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. 'మా ఆలోచన హరితాంధ్రప్రదేశ్.. మా ఆశయం స్వర్ణాంధ్రప్రదేశ్. విద్యార్థులు విరివిగా మొక్కలు నాటాలి. మొట్టమొదటిగా నాటే మొక్కకు వారి తల్లి పేరు పెట్టాలి. నేను, పవన్ కల్యాణ్ వచ్చి వాటిని చూస్తాం. ఎక్కువ మొక్కలు నాటే పర్యావరణ ప్రేమికులను, విద్యార్థులకు ఏటా గణతంత్ర దినోత్సవాన పురస్కారాలు అందిస్తాం' అని చెప్పారు.

వైకాపా హయాంలో రూ.19 వేల కోట్ల సహజవనరుల దోపిడీ

జగన్ ప్రభుత్వం రూ.19 వేల కోట్ల సహజవనరుల దోపిడీకి పాల్పడిందని చంద్రబాబు అన్నారు. 'అడవులను ఇష్టానుసారం నరికేయడం వల్లనే వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. మొన్నీ మధ్య కేరళలో వచ్చిన వరదలకు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. నెలలో కురవాల్సిన వర్షాలు ఒకే రోజులో కురుస్తున్నాయి. 2014 నుంచి రాష్ట్రంలో అటవీ సంపద, పర్యావరణ పరిరక్షణ కోసం తెదేపా ప్రభుత్వం చాలా ప్రాధాన్యమిస్తోంది. అప్పట్లో నరేగా నిధులు అనుసంధానించి కొండలు, గుట్టలు, అడవుల చుట్టూ కందకాలు నిర్మించి వర్షపు నీరు కొండల్లోనే ఇంకేలా చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. ఆ తరువాత వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో ప్రకృతి సంపదను సర్వనాశనం చేసింది. వ్యవస్థలను జగన్ ఎంతగా నిర్వీర్యం చేశారో చెప్పడానికి సినీనటి జత్వానీ వ్యవహారమే ఓ నిదర్శనం. ప్రజల ప్రాణాలను రక్షించాల్సిన పోలీసులే ఆమెపట్ల ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో చూశాం. ఇలా చేస్తే ప్రజలకు ఇంకెవరు రక్షణ? మేం గతంలో అడవుల్లో ఎర్రచందనం పెంచితే వైకాపా ఆ చెట్లను నరికేందుకు స్మగ్లర్లను రంగంలోకి దించింది. వారికే మొన్నటి ఎన్నికల్లో టికెట్లిచ్చింది. కాలజ్ఞానం రాసిన బ్రహ్మంగారి రవ్వలకొండను సైతం కొట్టేశారు' అని మండిపడ్డారు.

## 175 నియోజకవర్గాల్లో నగరవనాలు

కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మహోద్యమంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని సీఎం చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజవర్గాల్లో నగరవనాలు, 32 ఎకో టూరిజం పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. నరేగా నిధులు అనుసంధానించి, నగర వనాల్ని జపాన్‌కు చెందిన మియావాకీ విధానంలో అభివృద్ధి చేస్తామన్నారు. తక్కువ విస్తీర్ణంలో, తక్కువ వ్యయంతో ఎక్కువ మొక్కలు నాటడమే మియావాకీ ఉద్దేశమని చెప్పారు. ఇది దేశవ్యాప్తంగా అమలయ్యేలా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆలోచన చేయాలని సూచించారు. పర్యావరణ ప్రేమికుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పచ్చదనం పెంచేందుకు చేస్తున్న కృషిని అందరూ అభినందించాలన్నారు. ఆయన సంకల్పం మేరకు 50 శాతం పచ్చదనాన్ని సాధించడమే లక్ష్యంగా అడుగులు వేయాలని సూచించారు.

## వర్షంతో పల్నాడు పర్యటన రద్దు

ఈనాడు, నరసరావుపేట: పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాణి గ్రామంలోని జేఎన్‌టీయూ కళాశాల ప్రాంగణంలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ప్రారంభించాల్సిన వన మహోత్సవ కార్యక్రమం వర్షం కారణంగా రద్దయింది. ప్రత్యామ్నాయంగా మంగళగిరిలోని ఎకో పార్కులో వనమహోత్సవం నిర్వహించారు.

## అడవుల సంరక్షణతోనే మనుగడ: పవన్ కల్యాణ్

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ కోటి మొక్కలు నాటే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 29 శాతంగా ఉన్న పచ్చదనాన్ని 50 శాతానికి తీసుకెళ్లే దిశగా కృషి జరుగుతోందని చెప్పారు. ఈ మహోద్యమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గత ప్రభుత్వం ఇష్టానుసారం చెట్లను నరికేసిందన్నారు. ఈ రోజు నాటే ప్రతి మొక్క భావితరాల కోసమేనని, అడవులను పరిరక్షించుకుంటేనే తప్ప మానవాళికి మనుగడ లేదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి శాఖాపరంగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో అటవీశాఖ ఉన్నతాధికారులు అనంతరాము, చిరంజీవి చౌదరి, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

# ఖర్గే గారూ... తెలంగాణ ప్రభుత్వానికీ సలహా ఇవ్వండి

ఖర్గే గారూ... మీరు చెప్పినట్లుగా ఒకరి ఇంటిని కూల్చేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా చేయడం అమానవీయం, అన్యాయం అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. మహబూబ్ నగర్ పట్టణ సమీపంలో ఇళ్లను కూల్చివేసిన ఘటనపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గతంలో బుల్డోజర్ పాలనపై ఖర్గే చేసిన ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులను చేయడం అమానవీయం, అన్యాయం" అని ఖర్గే గతంలో ట్వీట్ చేశారు. దీనిని కేటీఆర్ ప్రస్తావించారు. తెలంగాణలోనూ చట్టం, న్యాయవ్యవస్థ పట్ల తీవ్ర ధిక్కారం కనిపిస్తోందని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలో పేదలకు చెందిన 75 ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు కోల్పోయిన ఈ నిరుపేదల్లో 25 కుటుంబాలు వికలాంగులవేనని తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా కేటీఆర్ పోస్ట్ చేశారు. సరైన విధివిధానాలు లేని చట్టం చట్టమే కాదన్నారు. దయచేసి తెలంగాణను ఈ దేశంలో మరో బుల్డోజర్ రాజ్యంగా మారకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వండని ఖర్గేకు సూచించారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం అవుతారు

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో నీటి పారుదల పనులపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నల్గొండ ప్రజల ఆశీస్సులతో ఉత్తమ్ మంత్రి అయ్యారన్నారు. ముమ్ముందు ఆయన తప్పకుండా సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. తన నాలుకపై పుట్టుమచ్చలు ఉన్నాయని, తాను ఏది చెప్పినా తప్పకుండా జరుగుతుందన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, బునాదిగాని పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాల్వను రీడిజైన్ చేయాలని కోరారు. ఈ కాల్వ వెడల్పును పెంచాలన్నారు. దీంతో ఆయకట్టు కూడా రెండింతలు అవుతుందన్నారు. అధికారులు దూరదృష్టితో ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే సూచించారు.

# టార్గెట్ కాంగ్రెస్..

- మొదటి పేజి తరువాయి

ఓటమి తర్వాత నిరాశలో కూరుకుపోయిన కేడర్‌లో ఉత్తేజం నింపేందుకు కూడా ఈ పర్యటన ఉపయోగపడు తుందని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో దారుణ పరాభవం, ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ వంటి వాటితో బీఆర్ ఎస్ పూర్తిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపో యింది. దీనికితోడు ఆ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు కొందరు అధి కార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉనికి కోసం బీఆర్ స్ పోరాడుతోంది. పార్టీ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ వం టి నేతలు ప్రజాక్షేత్రం లో ఉండి పోరాడుతున్నప్పటికీ పెద్దగా స్పందన రావ డం లేదన్న అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్నా ళ్లూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్ జిల్లాల పర్యటనకు రెడీ అయినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# బీఆర్ఎస్ అంతు చూస్తం

- మొదటి పేజి తరువాయి

చేసింది బీజేపీయే అన్నారు. బీజేపీ ఏం చేసిందో చెప్పి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో పని చేస్తోందన్నారు.

## అవమానాలను తట్టుకొని ధర్మం కోసం, దేశం కోసం నిలిచిన పార్టీ

ఎన్నో అవమానాలను తట్టుకొని, దేశం కోసం, ధర్మం కోసం నిలిచిన పార్టీ బీజేపీ అని బండి సంజయ్ స్పష్టం చేశారు. భారతదేశం మరిన్ని ముక్కలు కాకుండా అడ్డుకున్న పార్టీ బీజేపీయేని వివరించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంబేద్కర్ కలలకు రూపం ఇచ్చిన పార్టీ మనదేనని అన్నారు. అశాంతికి, అల్లకల్లోలాలకు కారణమైన ఆర్టికల్ 370ని రద్దు చేశామని వెల్లడించారు. నాడైనా, నేడైనా, ఏనాడైనా దేశం కోసం, ధర్మం కోసం పరితపించే ఏకైక పార్టీ బీజేపీయేని ఉద్ఘాటించారు.

# పర్యాటకానికి సొబగులు

- మొదటి పేజి తరువాయి

సమీక్ష నిర్వహించారు. అటు ఉద్యోగాల కల్పనతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేలా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## పీపీపీ విధానంలో కొత్త ప్రాజెక్టులు

'కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తే సరిపోదు. హోటళ్లు, అతిథిగృహాలు నిర్మించి వదిలేస్తే ఉపయోగం ఉండదు. నిరంతరం వీటి నిర్వహణ మెరుగ్గా ఉంటేనే పర్యాటకులు వస్తారు. అందుకే కొత్త ప్రాజెక్టులన్నీ ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టాలి. తెలంగాణలో ఉన్న ప్రాచీన ఆలయాలు, చారిత్రక స్థలాలతో పాటు అటవీ ప్రాంతా ల్లో పర్యాటకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలి. అవసరమైన చోట్ల రాత్రి విడిది ఉండేలా కాటేజీలను నిర్మించాలి.

## పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

హైదరాబాద్ బయట సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కొత్త జూ పార్క్‌ను ఏర్పాటు చేయాలి. వివిధ ప్రాంతాల నుంచి జంతువులు, పక్షులను తీసుకువచ్చి కొత్త జూ పార్క్‌లో ఉంచాలి. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో అనంత్ అంబానీ మూడువేల ఎకరాల్లో వనతార పేరిట వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పారు. అలా ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, సంస్థలను కూడా రాష్ట్రానికి ఆహ్వానించాలి.

వికారాబాద్ జిల్లా అనంతగిరి ప్రాంతంలో అద్భుతమైన ప్రకృతి అటవీ సంపద ఉంది. అక్కడ ఉన్న 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెల్త్ టూరిజం అభివృద్ధికి వినియోగించాలి. బెంగుళూరులోని జిందాల్ నేచర్ క్యూర్ ఇన్‌స్టిట్యూట్ తరహాలో ప్రకృతి చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ప్రకృతి వైద్య రంగంలో పేరొందిన ప్రముఖ సంస్థలను పిలవాలి.

## యాదాద్రి రాజగోపురానికి బంగారు తాపడం

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్టకూ టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలి. తితిదే మాదిరే బోర్డుకు స్వయం ప్రతిపత్తి, విధివిధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయాలి. యాదగిరిగుట్ట ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించాలి. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులు చాలావరకు సగంలో ఆగాయి. ఇంకా చేయాల్సిన పనుల వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలి. కీసరగుట్టపై ఉన్న రామలింగేశ్వర ఆలయాన్ని ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి ప్రతిరూపంగా నిర్మించాలి.

## ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త పాలసీలు

హైదరాబాద్ ఫోర్త్ సిటీలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న హెల్త్ సిటీలో హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలి. ఇందులో తమ సెంటర్లు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే సంస్థలకు తగిన ప్రోత్సాహకాలు ఉండేలా కొత్త విధానం తయారు చేయాలి. వివిధ దేశాల నుంచి వచ్చేవారు నేరుగా ఎయిర్‌పోర్ట్ నుంచి ఆసుపత్రికి వెళ్లి వైద్యుల అపాయింట్‌మెంట్, చికిత్స తీసుకునేలా సదుపాయాలన్నీ ఉండాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి, ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు


# పురి ఇళ్ళు కాలిపోయిన వారికి నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం.

- ఆర్థిక సహాయం చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుమ్ముగూడెం మండలం యర్రబోరు గ్రామంలో పర్శిక. కిరణ్ పురి ఇళ్ళు కాలిపోయి ఇబ్బందులు పడుతున్న వారికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నిత్యావసర వస్తువులు మరియు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, మామిడి పుల్లారావు, భూక్య రంగా,ఆకుల వెంకట్ , రసమళ్ళ రాము, అది నారయణ తదితరులు పాల్గొన్నారు...

# అన్నెం వారి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,** భద్రాచలంలో కేకే ఫంక్షన్ హాల్ నందు జీవన్ రెడ్డి వెడ్స్ ఇందు ప్రియ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఎమ్మెల్యే తో పాతు భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, బండారు సుధాకర్, భూక్యా రంగా తదితరులు పాల్గొన్నారు...


# సింగరేణి వార్షిక లాభాలలో కాంటాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాల వాటా చెల్లించాలి.

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తింపజేస్తూ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ తో ఒప్పందం చేయటం పట్ల సింగరేణి సిఎండి ఎన్ బలరాంకి కాంట్రాక్ట్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సింగరేణి వార్షిక లాభాలలో కాంటాక్ట్ కార్మికులకు 10 శాతం లాభాల వాటా చెల్లించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా పర్సనల్ మేనేజర్ సింగు శ్రీనివాస్ కి కాంట్రాక్ట్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. సంబంధిత వినతి పత్రాన్ని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐఆర్ఎస్) కి పంపించాలని కోరారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ప్రమాద బీమా 30 లక్షల రూపాయలు స్కీమ్ అమలకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వాళ్లతో ఒప్పందం చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇతర జాతీయ బ్యాంకు అధికారులతో కూడా చర్చలు జరిపి ఆయా బ్యాంకుల వారితో కూడా 30 లక్షల ప్రమాద బీమా పథకం ఒప్పందం చేయాలని కోరారు. అదేవిధంగా పర్మినెంట్ కార్మికులతో పాటు సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 2023 – 24 వార్షిక లాభాలలో 10 శాతం లాభా ను బోనస్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అతి తక్కువ జీతాలతో ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు లేదా జీవో నెంబర్ 22 అన్న ఏదో ఒకటి అమలు చేసి వారికి న్యాయం చేయాలని . సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు ఈ ఎస్ ఐ వైద్య సౌకర్యం అమలు చేయాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంగోత్ మంగీలాల్ కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ట్రాఫిక్ నూతన సీఐగా భాధ్యతల స్వీకరణ




**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సీకే న్యూస్.. 30. ఆగస్టు:** యాదగిరిగుట్ట ట్రాఫిక్ నూతన సీఐగా వై. కృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. రాచ కొండ కమిషనర్ కార్యాలయం నుంచి కృ ష్ణ బదిలీ పై యాదగిరిగుట్టకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ రవి కుమార్ బదిలీ పై చర్లపల్లి పోలీస్ స్టేష్ న్ కి వెళ్లారు. యాదగిరిగుట్ట లో ట్రాఫిక్ సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన సీఐ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ విభజన లు ఉల్లంఘిస్తే ఉపేక్షిం చేది లేదని అన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనూ రాజకీయజోక్యం యదాతథం.

- సింగరేణి సొమ్మును దోచుకోవడంలో ఎలాంటి మార్పు లేదు.
- గుర్తింపు సంఘ ధ్రువపత్రం జారీకి మోకాలడ్డుతున్నది ఎవరు.
- నాలుగేళ్ళ కాలపరిమితితో గుర్తింపు పత్రం జారీ చేయాలి.
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**కొత్తగూడెం : గత బిఆర్ఎస్ ప్రభుత్వం కు తీసిపోని విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సంస్థపై ఆధిపత్యం చెలాయిస్తూ రాజకీయ జోక్యానికి పాల్పడుతోందని, ఈ విధానం సింగరేణి సంస్థ మనుగడకు ప్రమాదకరంగా మారిందని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్రకమి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. యూనియన్ కేంద్ర కార్యాలయం 'శేషగిరి భవన్'లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర పాలకులు సింగరేణి సంస్థను దోచుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, సొమ్మొకరిది సోకొకరిది అన్న చందంగా పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు, కార్మిక వాడల అభివృద్ధికి, కార్మిక కుటుంబాల సంక్షేమానికి వినియోగించాల్సిన సియస్ఆర్ నిధులను దారి మళ్లించుకుటూ సంస్థకు, కార్మికులకు ద్రోహం చేస్తున్నారన్నారు. ఎన్నికలు జరిగి ఎనిమిది నెలలు కావస్తున్నా గుర్తింపు ధ్రువపత్రం అందించడంలో యాజమాన్యం మీనమేషాలు లెక్కిస్తోందని, ధ్రువ పత్రం జారీకి మోకాలడ్డుతున్నదెవరని ప్రశ్నించారు. నాలుగేళ్ల కాలపరిమితి తో గుర్తింపు పత్రం అందించాలని డిమాండ్ చేశారు. టిజిబికెఎస్ సంఘానికి ఆరేళ్ళు గుర్తింపు హోదాను కొనసాగిస్తే నోరు మెదపని కార్మిక సంఘాలు, రాకకీయ పార్టీలు ఏఐటీయూసీకి రెండేళ్ల కాలపరిమితి ఇస్తామంటే సంబరపడటం సరైంది కాదని, ఏఐటీయూసీని వదిలించుకోవడానికి జరుగుతున్న కుట్రను న్యాయపరంగా తిప్పికొడతామన్నారు. మెడికల్ బోర్డు వ్యవస్థ అవినీతికి అడ్డాగా మారిందని, రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షల వసూలు చేస్తూ అనర్హులను అన్ఫిట్ చేస్తున్నారని ఆరోపించారు. పక్షవాతానికి గురై, మూడు స్టెంట్లు వేయించుకున్న ఓ కార్మికుడిని డబ్బులు ఇవ్వలేదనే నెపంతో ఫిట్ చేసి, డబ్బులు చెల్లించిన కార్మికుడు ఆరోగ్యాంగా వున్నా ఆన్ఫిట్ చేస్తున్న సంఘటనలు, పదవి విరమణ పొందిన కార్మికులను కూడా బోర్డు మెడికల్ చేసిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, ఈ అవినీతి అక్రమాలపై సిబిఐ, సిఐడి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల నుంచి సాధారణ ఉద్యోగి వరకు ఈ అవినీతిలో హస్తం ఉందని, సిఎంఓ ప్రమోషన్లో కూడా లక్షల రూపాయలు చేతులు మారాయన్నారు. అనారోగ్యం బారినపడి రిఫర్ చేస్తున్న కార్మికుల వద్ద నుంచికూడా నిబంధనలు విరుద్ధంగా డబ్బులు రికవరీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం తమ తీరు మార్చుకొని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో నాయకులు మిర్యాల రంగయ్య, కె సారయ్య, కె వీరభద్రయ్య, వై వి రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్, రాంగోపాల్, గట్టయ్య, రమణమూర్తి, కిష్టాఫర్, రాములు, రాము తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారులకు రోటరీ చేయూతనివ్వడం అభినందనీయం.

- భద్రాచలం ఏ యస్ పీ అంకిత్ కుమార్ సంఖ్వార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**జీవనోపాధి కోసం రోడ్డుపై కూరగాయలు, పండ్లు, టీ లు కాఫీలు టిఫెన్లు అమ్ముకుని జీవనం సాగించే లబ్ధిదారులైన నక్క సుబ్రమణ్యం, ఇనుముల ప్రవీణ్ , షేక్ గౌస్య మణి తదితర చిరువ్యాపారులకు 60 వేల రూపాయల విలువ గల తోపుడు బండ్లను చార్జబుల్ దీపాలను అందించి రోటరీ చేయూతనివ్వడం అభినందనీయం అని అభినందిస్తూ ఈ ప్రాంతంలో రోటరీ క్లబ్బులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఏ యస్ పీ అధికారి అంకిత్ కుమార్ సంఖ్వార్ పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ అధ్యక్షులు డా.రమేష బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల తాజా మాజీ గవర్నరు డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యదర్శి చెరుకుమిల్లి శ్రీనివాసరావు, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ ధనికొండ రాఘవయ్య కార్యదర్శి రొటేరియన్ గంజి సంపత్ లతో పాటు ముఖ్య అతిధి ఏయస్పీ చేతుల మీదుగా రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ నందు నూతన సభ్యులుగా చేరిన బొలిశెట్టి రంగారావు రిటైర్డ్ ఈ ఈ ప్రభాకర్ మరియూ నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 30:**ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన గుళ్ళపల్లి కావ్య అనారోగ్యం కారణంగా ఈ నెల 28 న మరణించడం జరిగింది..వారికి ముగ్గురు అమ్మాయిలు తల్లిని కోల్పోయిన వారిని శుక్రవారం రోజున బండారి ప్రసాద్ ముదిరాజ్ పరామర్శించి మృతురాలికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 50 కిలోల బియ్యాన్ని ప్రసాద్ ముదిరాజ్ పాప వత్సల పుట్టిన రోజు సందర్భంగా ఇప్పించడం జరిగింది.మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఈ కార్యం చేయడం జరిగింది అని ప్రసాద్ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారి రాములమ్మ,కావ్య కుటుంబ సభ్యులు,బంధువులు,గ్రామ ప్రజలు పేరపు కొమురయ్య,దంతూరి వెంకటేష్,శ్రీను,శ్రీకాంత్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.కావ్య కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు,బంధువులు ప్రసాద్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# సుజాత నగర్ మండలంలో ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన

- కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశాలు
- ఎంపీ సమక్షంలో 100 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక
- అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్య%శీ% ఇస్తామని అభయం

**సికె న్యూస్ ప్రతినిధి,సుజాతనగర్:** ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం సుజాతనగర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. సర్వారం, రాఘవపురం, సింగభూపాలెం, సుజాత నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. రాఘవపురం, మాల బంజర గ్రామాల నుంచి బీఆర్ఎస్, ఇతర పార్టీల 50 కుటుంబాల వారు, సింగభూపాలెం గ్రామం నుంచి 50 కుటుంబాల వారు కాంగ్రెస్ లో చేరారు. వీర%శీ%దరికీ పార్టీ కండువాలు కప్పి.. ఎంపీ రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అందరికీ అండగా ఉంటానని అభయం ఇచ్చారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఇటు సింగరేణి, కేంద్రియ పరిశ్రమలు ఉన్న%శీ%దున ఎయిర్ పోర్టు నిర్మాణ ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఇప్పటికే తాను దృష్టి పెట్టి ఆ ఫైల్ లో కదలిక తెచ్చినట్లు తెలిపారు. రైల్వే కు సంబంధించిన కీలక అంశాలను కూడా సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. తన నిధులను ప్రణాళిక ప్రకారం కేటాయిస్తా అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఏ కార్యక్రమం ఉన్నా.. తాను తప్పక హాజరు అవుతానని తెలిపారు. నిరంతరం అందుబాటులో ఉంటానని, శ్రేణులు నేరుగా వచ్చి కలవొచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో.. మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగా సీతారాములు, ఆళ్ల మురళి, విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, నాయకులు బాదావత్ రాము, చిమట నాగేశ్వరరావు, బాగం మోహన్ రావు, లొసెట్టి నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పు రద్దు చేయాలని రిలే నిరాహారదీక్షలు..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,** భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు చేపట్టరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్గీకరణ పోరాట సమితి అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు రద్దు చేయాలని, రాజ్యాధికారం వైపు అడుగులు పడుతున్న నేపథ్యంలో దళితులు ఎక్కడ అధికారం చేపడతారో అని దళితుల ఐక్యత చూసి ఓర్వలేక అధికార వ్యామోహంతో ఉన్న కొన్ని అగ్రకుల మనువాదులు అన్నదమ్ములుగా ఉన్న దళితులను విడదీసి రాగ ద్వేషాలు రెచ్చగొట్టి ఉసుగొలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి అని దళితులు మేలుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ముంపు మండలాల ఇంచార్జ్ దేగల వంశీ మాట్లాడుతూ మహానుభావుడు బి ఆర్ అంబేద్కర్ గారు ఈ దేశానికి యిచ్చినటువంటి రాజ్యాంగాన్ని మార్చే , మొత్తం ఎస్సీ ల కు ఉన్నటువంటి రిజర్వేషన్ తొలగించే కుట్రలో భాగమే ఈ వర్గీకరణ అని కొన్ని రాజకీయ పార్టీలు దళితులను కొన్ని వర్గాలను పావులగా వాడుకుంటుంది అని అది నా దళిత ప్రజానీకం గమనించాలి అని మాలలు ముందు వరసలో ఉండి అట్టడుగు లోని అన్ని వర్గాలను కలుపుకొని అంబేద్కర్ గారు ఇచ్చినటువంటి రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ,మా ప్రాణాలు సైతం అర్పిస్తమని అన్నారు..

ఈ యొక్క కార్యక్రమంలో వర్గీకరణ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ , దేగల వంశీ, శివ, సరేళ్ళ వెంకటేష్, శ్రీను , సందీప్, వెంకన్న , రాఘువులు, రామకృష్ణ, కార్తీక్, సత్తిబాబు, సురేష్, వెంకటేశ్వర్లు, ఉప్పెర్ల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ పొదెం వీరయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30:**దుమ్ముగూడెం మండల పర్యటనకు విచ్చేసిన గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వ్యాధి గ్రస్తులతో వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని, వైద్యాధికారుల తో చర్చించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అందరిని ఈ రెండు నెలలు తస్మాత్ జాగ్రత్త వహించాలని, విధులు పట్ల అలసత్వం వహిస్తే తీవ్ర పర్యావసనం ఎదురుకోవాల్సి వస్తుందని.... ఇప్పటి వరకు వారు చేసిన సేవలకు అభినందిస్తూ... గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు పట్ల శ్రద్ధ వహించ వలసిందిగా మండల అభివృద్ధి అధికారికి చరవాణి లో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత పై గిరిజన గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించవలసిందిగా ఆదేశించారు.

# గిరిజన పిల్లలకు ఐటీసీ చేయూత.

- గిరిజన గురుకుల కళాశాల బాలికలు పదిమంది ఐటీసీ ఆర్థిక సహకారానికి ఎంపిక.
- ఐఐటి, నీట్, స్పోర్ట్స్ లో రాణించిన ఒక్కొక్కరికి రూ. 25 వేలు సహాయం.
- ఐటిడిఏ పిఓ చేతుల మీదుగా ఆర్థిక సహకారం అందజేత.
- బాలికలు ధైర్యంగా ఉంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఐటిడిఏ పిఓ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**భద్రాచలం గిరిజన గురుకులంలో చదివి ఐఐటి, నీట్, ఐజర్ సీట్స్ సాధించిన, క్రీడల్లో రాణిస్తున్న పూర్వ, ప్రస్తుత మొత్తం పదిమంది బాలికలు భద్రాచలం ఐ.టి.సి. పి.ఎస్.పి.డి ఆర్థిక సహకారానికి ఎంపికయ్యారు. ఒక్కొక్కరికి రూ. 25 వేలు చొప్పున చెక్కులను శుక్రవారం ఐటిడిఏ పి.ఓ రాహుల్ ఐఏఎస్ చేతుల మీదుగా బాలికలకు మరియు వారి తల్లి దండ్రులకు అందజేశారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలో... ఐటీడీఏ పిఓ రాహుల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ నగదు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ... ఐఐటి, నీట్, స్పోర్ట్స్ లో రాణించిన భద్రాచలం గిరిజన గురుకుల బాలికలను ఆయన అభినందించారు. వీరిని ప్రోత్సహిస్తూ ఐటిసి ఆర్థిక సహకారం అందజేయడం ప్రశంసంచదగ్గ విషయం అన్నారు. బాలికలు ధైర్యంగా ఉండి, లక్ష్యాన్ని పెట్టుకొని, గమ్యస్థానాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఐటీసీ పీ.ఎస్.పీడీ హెచ్ఆర్ మేనేజర్ డి. చంగల్ రావు మాట్లాడుతూ...తమ ఐటీసీ తరఫున చదువులో రాణిస్తున్న పిల్లలను ప్రోత్సహించేందుకు ఇటువంటి ఆర్థిక సహకారాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నగదును పిల్లలు సద్వినియోగం చేసుకొని తమ తమ చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి కే నాగార్జున రావు , భద్రాచలం గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ ఏ.పద్మావతి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ రమాదేవి, ఐటిసి భద్రాచలం మహిళా సమితి వైస్ ప్రెసిడెంట్ రేష్మ ప్రణవ శర్మ, సెక్రటరీ ఆల్క ప్రపుల్ల,భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల హిస్టరీ లెక్చరర్ తోటమల్ల బాలయోగి తదితరులు పాల్గొన్నారు

# యాదగిరిగుట్ట బస్సు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ ఆగస్టు 30:** యాదగిరిగుట్ట మండలం గంగసాని పల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు బస్సు లు లేకపోవడంతో ఆటాలో ప్రయాణీ స్తూ ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లో కె ళ్తే యాదగిరిగుట్ట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలనలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆరు కిలో మీటర్ల దూరం ఉన్న ఆ గ్రామం నుంచి రోజు పాఠశాల కు వస్తున్నారు. బస్సులు లేక పోవడంతో నిత్యం రూపాయలు 50 లు ఖర్చు పెట్టి పాఠశాలకు రావడం ఈ పేద్ విద్యార్థులకు భారంగా మారుతొంది.

# సీనియర్ సిటిజన్స్ జీవితమే ఒక పాఠ్యాంశం

- ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచేంద్రిక రెడ్డి






**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,ఆగష్టు 30,** శుక్రవారం ఇల్లందు స్థానిక గోవింద్ సెంటర్ లో గల పెన్షనర్ల భవన్ నందు న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీనియర్ సిటిజన్స్ రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని సీనియర్ సిటిజన్స్ వృద్ధాప్యంలో ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా వారి యొక్క పిల్లలు ఆర్థిక స్తోమత ఉండి పోషించలేని క్రమంలో సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకున్నట్లయితే వారు దరఖాస్తును స్వీకరించి ఎంక్వయిరీ చేసి కమిటీని నియమిస్తుంది. అంతేకాకుండా ఇల్లందు న్యాయ సేవ సంస్థ ఆశ్రయించినట్లయితే మీ దరఖాస్తుల స్వీకరించి ఉచిత న్యాయ సేవ ద్వారా సత్వర పరిష్కారం అందిస్తామని సెక్షన్144 భారతీయ న్యాయ సురక్ష సంహిత ద్వారా మనోవర్తి పొందవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్ , మోదుగు వీరేంద్రబాబు , రిటైర్డ్ ఎంఈఓ స్వామి దాస్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహ లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల కు మెనూ ప్రకారం పుష్టికరమైన ఆహారము తో పాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యా బోధనలతో పాటు వారి ఆరోగ్యం పట్ల సంబంధిత హెచ్ ఎం లు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శుక్రవారం భద్రాచలం లోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని డార్మెటరీ బ్లాకు ,కిచెన్ షెడ్డు కూరగాయలు , పాఠశాల లోపల బయట మరియు తరగతి గదులు టాయిలెట్లు, బాత్రూంలు, నిర్వహణ మరియు పాఠశాల ఆవరణ సరిగా ఉన్నది లేనిది పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని ఆయన పరిశీలించి, మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థినిల పట్ల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వాతావరణం మార్పు వలన సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున పిల్లల యొక్క ఆరోగ్యములో మార్పులు సంభవిస్తాయని గమనిస్తూ ఉండాలని, ఎవరైనా పిల్లలు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. పాఠశాలల్లో ముఖ్యంగా విద్యార్థినిల కు ఇబ్బందులు కలగకుండా టాయిలెట్, మంచినీరు, బాత్రూమ్స్, కరెంటు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, తప్పనిసరిగా ఉండాలని అన్నారు. పిల్లలు రాత్రిపూట బయటకు రాకుండా చూడాలని, విషపూరితమైన క్రిమి, కీటకాలు, పాములు, తేళ్లు సంచరిస్తూ ఉంటాయని సంబంధిత సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయన సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు పిల్లలకు మెనూ ప్రకారం భోజనము అందించాలని, రాత్రిపూట చదివించడానికి ప్రత్యేకంగా ఉపాధ్యాయులు స్థానికంగా ఉండాలని విద్యార్థినిల కు వారికి సంబంధించిన సబ్జెక్టులలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని అన్నారు. 05వ తరగతి, 08వ తరగతి, పదవ తరగతి విద్యార్థినీలకు గణితం సబ్జెక్టు బోధిస్తున్న అంశాలను ఆయన పరిశీలించి తప్పకుండా విద్యార్థినిల కు పూర్తి స్థాయిలో అర్థమయ్యేలా గణితం బోధించాలని అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధన తీరును ఆయన పరిశీలించి సబ్జెక్ట్ టీచర్లు బోధిస్తున్న పాఠాలు అర్థమవుతున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాల లో పనిచేసే హెచ్ ఎం లు, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు పనిచేసే సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని, స్థానికత పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పదవ తరగతి పిల్లల చేత కంప్యూటర్లకు సంబంధించి అంశాలను పరిశీలించి, ఐదవ తరగతి పిల్లల చేత గణితంలోని అంశాలను విద్యార్థినిల చేత చెప్పించి ప్రతి పిల్లలకు తప్పనిసరిగా గణితం సబ్జెక్టులో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు,ఎక్కాలు బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేశారు. తప్పని సరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో మంచినీరు, టాయిలెట్లు, బాత్రూంలు, గోడలు బ్లీచింగ్ క్లోరిన్తో శుభ్రం చేయించాలని హెచ్ఎం కు ఆదేశించారు. పాఠశాల ఆవరణ చుట్టు ప్రతిరోజు శుభ్రం చేయాలని అందుకు హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుభద్ర, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**
గత 19 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయ లో సీట్లు సాధిస్తున్న బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 2024- 2025 సంవత్సరంలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుట కు ఈ నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారు ఈనెల 01 నవంబర్ 2024 ఆదివారం ఉదయం 9:30 ని: లకు బ్రిలియంట్ స్కూల్ %ఢ% కాలేజ్ నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రైవేట్ మరియు గవర్నమెంట్ స్కూల్ ల లో 5 వ తరగతి చదువుతున్న తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని ఈ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు బి.ఎన్. ఆర్ తెలియజేశారు నవోదయ మోడల్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరు పూర్తి వివరాలకు సంప్రదించగలరు. బ్రిలియంట్ స్కూల్ సారపాక సెల్:9866283566, 7675040619

# జైన్ పాన్ మహల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జర్నలిస్ట్ షానూర్ బాబా




**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 30:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో బస్టాండ్ ఎదురుగా నూతనంగా జైన్ పాన్ మహల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు, మైనార్టీ సేవా సంఘం అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా

అనంతరం జైన్ పాన్ మహల్ యజమాని అయినా మొహమ్మద్ అహ్మద్ (బబ్బు) కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్, మైనార్టీ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఖాజా ఫసిఒద్దీన్,జాకీర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటువంటి షరతులు లేకుండా రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- ప్రగతిశీల రైతు సంఘ డివిజన్ కార్యదర్శి బానోతు ధర్మ

**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులకు ఇచ్చిన హామీలనువెంటనే అమలు
చేయాలని అఖిల భారత ప్రజల రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సుజాతనగర్ మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ పార్టీ జిల్లా నాయకులు ఎద్దుల పురం గోపాలరావు మాట్లాడుతూ
రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి రైతాంగానికి ఇచ్చిన హామీలు అన్నిటిని అర్హులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా చేయాలని రైతు భరోసా పంటల భీమా రైతు బీమా పథకాలను అమలు చేయాలని రైతుల అవసరమైన పంట రుణాలను ఇవ్వాలని ధరణి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది
పాలకులు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమను వల్లిస్తున్నారని వారు దుయ్యబట్టారు
దేశానికి పట్టెడు అన్నం పెట్టే రైతులకు సరైన న్యాయం జరగటం లేదని
రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదని పాలకులు ఎన్నో గొప్పలుగా చెప్పుకుంటున్న ఆచరణలో వ్యవసాయ రంగంపై రైతాంగం పై వారి సవతి తల్లి ప్రేమ కనబడుస్తుందని వారు అన్నారు
ఇప్పటికైనా ఎటువంటి శరతులులేకుండా అన్ని రకాల రైతు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు
మండలంలోని 2018 పూర్వం మ్యానువల్ పానీ పై అషెర్మెంట్ పట్టాపై కవుల్దార్ రైతులకు రుణాలు ఇచ్చిన ఈ రుణాలు ఇప్పటికీ మాఫీ కాలేదని ఈ రైతులకు ఆర్ఓఆర్ పట్టాలేదని కారణంతో రుణమాఫీ చేయలేదని వారు తెలియజేశారు ఈ రైతుల రుణాలను తక్షణమే మాఫీ చేసి అర్హులైన రైతులందరికీ పంటకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి తెలియజేశారు లేని ఎడల అన్ని వర్గాల రైతుల తోటి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో మండల నాయకులు కేశవరావు రాయలసీదు కల్తి రామయ్య సులబోయిన శీను కోర మాణిక్యం పాపారావు గడ్డం పాపమ్మ తదితరులు పాల్గొన్నారుఖు



# ప్రజా ప్రభుత్వంలో విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి

**పిల్లలకుపౌష్టికాహారాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు**

**ధర్మరాజుల వెంకటనారాయణ**



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీ నందు గల %గ్గూూా% పాఠశాల నందు 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మీరా సాహెబ్ గారి ఆధ్వర్యంలో తిధి భోజనంలో భాగంగా పౌష్టిక ఆహారాన్ని అందజేసిన గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకులు ధర్మరాజుల వెంకటనారాయణ మరియు టిపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని బృందం.లి పాల్గొన్నారు

# గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.



- గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలి.
- ఎస్పీ రోహిత్ రాజు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను జిల్లా పోలీస్ శాఖ తరఫున గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకుల కు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు.

గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని, ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.

మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి.

వృద్ధులు,చదువుకునే విద్యార్ధులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి.

గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

## జూలూరుపాడుమండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ బస్సు షెల్టర్ ప్రజల కల కలగానే మిగిలిపోయింది

- అఖిలపక్ష నాయకుల ఆవేదన



**సికే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం మెయిన్ రోడ్డు సెంటర్లో పబ్లిక్ టాయిలెట్స్ మరియు బస్ షెల్టర్ లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతి ఒక్కరు వారి వారి పనులు నిమిత్తం సెంటర్కు వచ్చి గంటల తరబడి సెంటర్లో ఉంటున్నారు అలాంటి వారికి పబ్లిక్ టాయిలెట్స్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని మరి ముఖ్యంగా మహిళలు వృద్ధులు చిన్నపిల్లలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అదేవిధంగా బస్సు షెల్టర్ లేక మండల ప్రజలు ఇటు ఖమ్మం కు అటు కొత్తగూడానికి వారి వారి అవసరాలు నిమిత్తం ఎల్లాలిసి వచ్చిన ప్రజలు బస్సులు కోసం నడిరోడ్డు మీద ఎర్రటి ఎండలో నిలిచావలసి వస్తుంది వర్షం అయితే వర్షంలోనైనా తడుసుకుంటూ నిలుచవలసి వస్తుంది పక్కనున్నటువంటి షాపుల వద్దకు వెళ్లి నిలుచుంటే వారు నిల్చోనీయని పరిస్థితి మేము ఈ పరిస్థితి అంతా గమనించి సంబంధిత అధికారులకు పబ్లిక్ టాయిలెట్స్ బస్సు సెంటర్ నిర్మించాలని ఎన్నో వినతి పత్రాలు సంబంధిత అధికారులకు ఇచ్చిన వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం కరెక్ట్ అయిన పద్ధతి కాదని వారన్నారు ప్రజల అవసరాలు నిమిత్తం సెంటర్లో పబ్లిక్ టాయిలెట్స్ బస్ షెల్టర్ త్వరగా నిర్మించాలని వారన్నారు లేని పక్షంలో దశలవారీగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్

%దీ+ూా% జిల్లా ప్రధాన కార్యదర్శి మూడ్ నాగరాజ్ చౌహాన్ వీరన్న తదితరులు పాల్గొన్నారు

## సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు.

- 2364 మందిని జనరల్ మజ్దూర్లు గా క్రమ బద్ధీకరణ కు ఆమోదం.
- వీరిలో 243 మంది మహిళలు త్వరలోనే ఉత్తర్వుల జారీ సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 30,**సింగరేణి కాలరీస్లో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమ బద్ధీకరిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్ (పర్సనల్)కు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు 1వ, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థ లో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది.

క్రమశిక్షణతో పనిచేయాలి.. : సీఎండీ ఎన్.బలరామ్

సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నట్లు... ఈ నేపథ్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్. బలరామ్ సూచించారు. ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని, కానీ సింగరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్ మజ్దూర్లుగా క్రమ బద్ధీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్యూటీలకు గైర్హాజరు కావొద్దని, సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కంపెనీ ఆధ్వర్యంలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని.. అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కంపెనీ వ్యాప్తంగా కార్పోరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం–1 ఏరియాలో 563 మంది, రామగుండం–2 ఏరియాలో 50 మంది, రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లి లో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నారు..

## కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు ఆరోగ్య భరోసా

- ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి
- సాయిగణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి సిఫారసు చెక్కుల పంపిణీ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేద ప్రజలకు ఆరోగ్య భరోసా సాధ్యమవుతుందని ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరినాథబాబు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం సాయిగణేష్ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు అందని చెక్కులను సైతం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని లబ్దిదారులకు వాటిని అందించేందుకు కృషిచేస్తున్నారన్నారు. మంత్రి పొంగులేటి చొరవతో రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు ముందస్తుగా ఎల్ వో సీ లను కూడా మంజూరు అవుతున్నాయన్నారు. 55 మంది లబ్దిదారులకు సుమారు రూ. 22 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది వీరారెడ్డి, బోడా వెంకన్న, ఏనుగు వెంకట్ రెడ్డి, దండ్యాల బాబు, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంపటి రవి, అంబేద్కర్, రానేరు మురళి, వెంకట నారాయణ, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గోశాలకు లారీ దాన కుట్టి బహుమానం

సౌహృదయం చాటుకున్న నవదుర్గ స్టీల్ కంపెనీ మేనేజర్ బలరాం



**సి కే న్యూస్ : ఆగస్టు 30:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ శ్రీ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలోనీ శ్రీకృష్ణ గోశాలలోనీ గోవుల కోసం శుక్రవారం రోజున శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి కార్యకర్త 6 వార్డు కౌన్సిలర్ లతా శ్రీ శ్రీశైలం గౌడ్ వారి ఆధ్వర్యంలో ఒక లారీ కుట్టి దాన కొరకు %=ం%20000. రూపాయలు మరియు. విష్ణు పద్మ దంపతులు 12000. వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. మరియు. బొంత పల్లి మల్లమ్మ రాములు జ్ఞాపకార్థం. మరియు వారి కుమారులు బొంత పల్లి విద్యాసాగర్. వీరయ్య వీరేశం 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. గోరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. శ్రీకృష్ణ గోశాలలో గోవులకు ఒక లారీ కుట్టి దానం చేసిన నవదుర్గ కంపెనీ మేనేజర్ బలరాంకు విష్ణు పద్మకు దంపతులకు. బొంత పల్లి విద్యాసాగర్ కిరణ షాపు వాళ్లకు ధన్యవాదాలు తెలియజేశారు..

## వాజేడు లో భారీగా గంజాయి పట్టివేత.

- ఇరువురు వ్యక్తుల అరెస్టు
- ఏఎస్పీ శివం ఉపాధ్యాయ.



**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని, జూనియర్ కళాశాల రోడ్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇరువురు వ్యక్తులను పోలీసులు తనిఖీలు నిర్వహించగా వారి వద్ద భారీగా గంజాయి పట్టుబడింది. ఈ మేరకు వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. కుమార్ గంజాయి స్వాధీనం కేసు వివరాలను శుక్రవారం సాయంత్రం మీడియా కు విడుదల చేశారు. ఎటు రు నాగారం ఏ. ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ వారి కార్యాలయం లో కేసు వివరాలను మీడియాకు విడుదల చేశారు. పొన్నాడ దుర్గ శివ , కుంజా నగేష్ అనే ఇరువురు యువకులు అనుమానాస్పదంగా వెళ్తుండగా అనుమానించి వారిని తనిఖీలు నిర్వహించారు. వారి వద్ద నుండి 15 కిలోల కు పైగా గంజాయి నీ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు మూడు లక్షల 91 వేల రూపాయలు కు పైగా ఉంటుందని అంఛనా వేశారు. గ్రామీణ యువత, ప్రజలు గంజాయి మహమ్మారి బారిన పడవద్దు అని, ఎవరైనా గంజాయి విక్రయి స్తానికి వస్తే వారి సమాచారం పేర్లను వెంటనే పోలీస్ శాఖ కు సమాచారం ఇవ్వాలని, ఈ సందర్భంగా ఎటురునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మరియు వెంకటాపురం పోలీస్ సి.ఐ. బండారి కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై రుద్ర హరీష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు, జగన్నాధపురం గ్రామాల్లో ప్రైవేటు వైద్యశాలలు, లేబరేటరీల తనిఖీలు.




**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్** :ములుగు జిల్లా వాజేడు మండలం జగన్నాధపురం, వాజేడు గ్రామాల్లో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ములుగు జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గ్రామీణ వైద్యులు ప్రాథమిక చికిత్స మాత్రమే నిర్వహించాలని, అవసరమైన కేసులను ప్రభుత్వ వైద్యశాలకు పంపించాలని ఆదేశించారు. అంతేకాక యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ను ఆర్ఎంపీలు వినియోగించవద్దని ఆదేశించారు. అలాగే రక్త పరీక్షా కేంద్రాలను కూడా తనిఖీలు నిర్వహించి, సంబంధిత లేబరేటరీ ఇన్చార్జిల అర్హతలను, ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖ చట్టాల ప్రకారం ప్రైవేటు వైద్యశాలలు, లేబరేటరీ చట్టాలను ఉల్లంగిస్తే చట్ట ప్రకారమైన క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ నరసింహారావు ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి ఆయాల రిటైర్మెంట్ వేడుకల్లో పాల్గొన్న సిడిపిఓ షలోమి



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్తు హాథిరామ్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం సంద్రుగొండ ప్రాజెక్టు జూలూరుపాడు సెక్టార్ నందు సూరారం అంగన్వాడి సెంటర్ నందు ఆయాగా పనిచేస్తున్న మార్క్యాపురిరసూల్ అనంతరం అంగన్వాడి సెంటర్ నందు ఆయాగా పనిచేస్తున్న సాయమ్మ గత 30 సంవత్సరాల నుండి అంగన్వాడి ఆయాగా విధులు నిర్వహిస్తూ ఈరోజు నాటికి రిటైర్మెంట్ అయినందున వారికి సంద్రుగొండ ప్రాజెక్ట్ సిడిపిఓ షలోమి జూలూరుపాడు సూపర్వైజర్ నాగమణి అంగనవాడి సెంటర్ టీచర్ సీతామహాలక్ష్మి జూలూరుపాడు టూ సెంటర్ టీచర్ విజయ మహాలక్ష్మి ఎంగిన పాలెం టీచర్ మణిమాల సూరారం టీచర్ సీతమ్మ అనంతారం టీచర్ సుజాత జూలూరుపాడు వన్ సెంటర్ టీచర్ నీలా సాయిరాం తండా టీచర్ సక్కుబాయి జూలూరుపాడు 3 సెంటర్ టీచర్ బాదావత్ సుభద్ర సెంటర్ టీచర్ ఆదిలక్ష్మి రామచంద్రాపురం సెంటర్ టీచర్ లక్ష్మి పలు సెంటర్ల ఆయాలు పాల్గొని సిడిపిఓ షలోమి ఆధ్వర్యంలో రిటైర్మెంట్ అయినా రసూల్ సాయములను ఘనంగా సన్మానించినారు అనంతరం వారి ఆయాలు కంటతడి పెట్టి రిటైర్మెంట్ వేడుకలు పలికినారు

# చిన్న పరిశ్రమలే దేశానికి వెన్నెముక

- చిక్క ప్రభాకర్ గౌడ్
- ప్రిన్సిపాల్ నవభారత్ డిగ్రీ కళాశాల.







**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 30:** చిన్న తరహా పరిశ్రమలే దేశానికి వెన్నెముక గా నిలిచి, దేశ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతాయని నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం "స్కిల్ ఇండియా" సహకారంతో ఏర్పాటు చేసిన విద్యార్థుల శిక్షణా,అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో 2021 నుండి ప్రతి ఏటా ఆగస్టు 30 న జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న పరిశ్రమలను ప్రోత్సహించడం,ఆర్థిక సహాయం అందించడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించతో పాటు, దేశాన్ని ఆర్థికంగా అగ్ర భాగాన నిలబెట్టవచ్చని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ సఫల్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా సీనియర్ రీసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల క్రితం ఇన్ఫోసిస్, రిలయన్స్ సంస్థలు కూడా చిన్న తరహా పరిశ్రమలు గానే ప్రారంభమై నేడు టాప్ టెన్ లో నిలిచాయన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, పరిశ్రమల స్థాపనలో, మరియు స్వయం ఉపాధి అవకాశాలకు ప్రాదాన్యత ఇవ్వాలని కోరారు. పరిశ్రమల స్థాపనలో విద్యార్థులకు శిక్షణా మరియు అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్, నవభారత్ కళాశాల అధ్యాపకులు ఫూల్ చంద్, సంతోష్ కుమార్, రీసోర్స్ పర్సన్లు వగ్గు క్రిస్టోఫర్, కొడారి వెంకటేష్, మాటూరి దశరథ, మహిపాల్ , హరిబాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

# తుంబూరు దయాకర్ రెడ్డి దయాకర్ రెడ్డి చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత..



**తల్లాడ ఆగష్టు 30 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ అధికారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందుకున్నారు. తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన రంజిత్ కు ఈ చెక్కును శుక్రవారం అందించారు. గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా కృషితో ఈ చెక్కు అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయనకు యాకూబ్ పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోదాడలో షీ టీమ్స్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే , ఎస్పీ.






- మహిళలపై అగాయత్యాలకు పాల్పడితే కటినంగా శిక్షించాలి
- ఈవ్ టీజింగ్ ను అరికట్టడానికి షీటీమ్స్ బాగా పని చేయాల
- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోదాడ.
- మహిళలకు పూర్తి రక్షణ కల్పించడం లక్ష్యం
- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 30:**కోదాడ పట్టణంలో కోదాడ సబ్ డివిజన్ స్థాయి పోలీస్ షీ టీమ్స్ కార్యాలయాన్ని కోదాడ శాసనసభ్యులు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ పట్టణంలో మహిళలకు భద్రత కల్పించడంలో భాగంగా షీ టీమ్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని పోలీసు శాఖకు అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు. మహిళలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్ ను సమర్థవంతంగా అణచివేయాలని, మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం కల్పించాలని పోలీసులను కోరారు. ఇంట్లో, పని చేసే చోట, కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ఏదోరకంగా ఆడవారికి అవమానం జరుగుతూనే ఉన్నది, దాడులు జరుగుతూనే ఉన్నవి అని, అలాంటి సంస్కృతి మారాలని ఒక మహిళగా అవేదన వ్యక్తం చేశారు. మహిళను గౌరవించాలి, ఆమెకు తగిన ప్రాధాన్యం ఉండాలని అన్నారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి, కోదాడ పట్టణంలో, నియోజకవర్గంలో ఈవ్ టీజింగ్ లేకుండా చేయడంలో షీటీమ్స్ బాగా పని చేయాలని కోరారు. ఫిర్యాదులపై త్వరగా స్పందించి బాధిత మహిళలకు బరోసా కల్పించాలని కోరారు. కళాశాలలు, కాలనీలు, అపార్ట్మెంట్స్, గ్రామాల్లో మహిళా భద్రత, షీటీమ్స్ కార్యకలాపాలను విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక పోలీసులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యాపేట కేంద్రంగా షీటీమ్స్ పని చేస్తున్నాయని, మెరుగైన భద్రత కల్పించడం ఈవ్ టీజింగ్ అరికట్టడానికి కోదాడ సబ్ డివిజన్ లో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాము, పూర్తి స్థాయి రక్షణ కల్పించడం పోలీసు లక్ష్యం అన్నారు. షీటీమ్స్ సిబ్బంది కళాశాలలు, కాలనీల్లో మహిళా భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు, ఈవ్ టీజింగ్ జరిగే ప్రాంతాలు గుర్తించి సాధారణ పౌరుల్లాగా కలిసిపోయి ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిలు గుర్తించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. మహిళా దాడులకు సంభందించిన మహిళలు ధైర్యంగ పిర్యాదు చేయాలి అని కోరారు. అవసరాన్ని బట్టి పిర్యాదు యొక్క వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు. పిర్యాదు చేయడానికి 8712686056 కు ఫోన్ చేయవచ్చు అలాగే డయల్ 100 కు ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చు అన్నారు.

ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మునిస్పల్ చైర్పర్సన్, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, సీఐ లు రజిత రెడ్డి, రాము, చరమంద రాజు, రామకృష్ణా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్సై లు, షీ టీమ్స్ సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# నూతన గ్రామ దేవతల.

విగ్రహాలు ఇప్పించిన డాక్టర్ ఉపేందర్ గౌడ్ శ్రీలత గార్ల దాతలకు ఘన సన్మానం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 30.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో .

ఈరోజు అంగరంగ వైభవంగా గ్రామంలోని నూతనంగా రేణుక ఎల్లమ్మ మరియు ఓనమైసమ్మ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో నిర్వహించినారు. గ్రామంలోని గౌడ సంఘం కుటుంబ సభ్యులు ఆడపడుచులు బిందెలతో విగ్రహాల పైన నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి.

గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విగ్రహాల దాత డాక్టర్ కాటపెల్లి ఉపేందర్ గౌడ్ శ్రీలత వారి కుటుంబ సభ్యులు పాల్గొని .

నూతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించినారు.

తదనంతరం సాయంత్రం గౌడ సంఘం కుటుంబ సభ్యులు అందరూ కలిసి గ్రామ పెద్దలు సహకారంతో బోనాలు సమర్పించినారు. గ్రామ పెద్దలు గౌడ సంఘము కుటుంబ సభ్యులు అందరూ కలిసి విగ్రహ దాత అయినటువంటి డాక్టరు ఉపేందర్ గౌడ్ శ్రీలత వారి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక అభినందనలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కోమ్మగాని ఐలయ్య గౌడ్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ కొమ్మ గాని లక్ష్మయ్య చెరుకు సత్యనారాయణ దంతూరి రాములు చెరుకు స్వామి రాగిరి రాములు కొమ్మ గాని జంగయ్య కుమ్మగాని సత్యనారాయణ రాగిరు మల్లేశం శ్రీకాంత్ రామచందర్ కొమ్మగాని వెంకటేశం చెరుకు అంజయ్య గడ్డమీద కుమార్ వెంకటేశం శంకరయ్య గ్రామ పెద్దలు గౌరవ సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మాజీ వయోజన విద్య సూపర్వైజర్ చలమయ్య మృతి..



**తల్లాడ ఆగష్టు 30 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** :తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాజీ వయోజన విద్య సూపర్వైజర్ మల్లిడి చలమయ్య గుండెపోటుతో మృతిచెందారు. గత 30 సంవత్సరాల క్రితం వయోజన విద్య విభాగంలో సూపర్వైజర్ గా విధులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అప్పట్లో పినపాక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోవడంతో గ్రామంలోనే ఉంటున్నాడు. దీంతో ఆయనకు ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచారు. మృతునికి భార్య, కుమార్తెలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు నాయకులు ఆయన పార్థివదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

# క్రీడల్లో రాణించిన అటవీశాఖ కళాశాల విద్యార్థులను అభినందించిన ప్రముఖులు..





**తల్లాడ ఆగష్టు 30 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

అటవీ కళాశాల, పరిశోధన సంస్థలో విద్యనభ్యసిస్తున్న తల్లాడ మండల విద్యార్థితో పాటు ములుగు జిల్లాకు చెందిన మరో విద్యార్థి క్రీడల్లో రాణించి సత్తా చాటారు. తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన పడిగల రాకేష్ డిస్కస్ త్రోలో రాణించి జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. శుక్రవారం సిద్దిపేట జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో డిస్కస్ త్రోలో రాకేష్, 400 మీటర్స్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన రఘువరన్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు అభినందించి ప్రశంస పత్రాన్ని అందించారు. ఒకే కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు ఈ రెండు పోటీల్లో రాణించటం పట్ల ఈ ప్రాంత వాసులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను పలువురు అభినందనలు తెలిపారు.

# శనివారం డయల్ యువర్ డి ఎం ప్రోగ్రాం



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** డయల్ యువర్ సత్తుపల్లి డీఎం ప్రోగ్రాం శనివారం సాయంత్రం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం ఉంటుందని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.


శనివారం సాయంత్రం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు 9959225962 కు ఫోన్ చేసి మీ సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకురావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. సత్తుపల్లి డిపో పరిధిలో ఉన్న ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మండల బ్యాంకర్ కమిటి సమావేశం



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికె న్యూస్ .. 30 ఆగస్టు** :యాదగిరిగుట్ట ఎంపీడీ వో కార్యాలయం లో ఆలేరు బ్లాక్ జాయింట్ మండల లవేల్ బ్యాంకర్ కమిటి సుమావేశం నర్వహించారు. ప్రభుత్వ పథకాలకు అర్హ్హ లైన రబ్ధిదారులకు సకాలంలో అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శివ రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశం లో నాబార్డ్ %ణణవీ% వినయ్ కుమార్ . %ణవా నూ జీణ% కృష్ణ %ూజ% కార్పొరేషన్ %జుణ% శ్యాంసుందర్. పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత సైదులు నాయక్..



**తల్లాడ ఆగష్టు 30 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** కొనిజర్ల మండల పరిధిలోని ఉప్పల్ చెలక గ్రామానికి చెందిన భూక్య కళ్యాణ్, నవితల వివాహం శుక్రవారం గ్రామంలో జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగులోతు బాలు, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను, బాణోతు తంత్యా, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**పెబ్బేరు ఆగస్టు30 (సి కే న్యూస్)**పెబ్బేరు మున్సిపాలిటీ కి చెందిన గంధం బాలస్వామి, చెలిమిళ్ళ గ్రామానికి చెందిన గాడిమూడి పెంటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి విషయం తెలియజేయగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుల కుటుంబాలకి 5వేల రూపాయల చొప్పున పంపించగా మృతుల కుటుంబాలకు గంధం రాజశేఖర్, మాజీ డైరెక్టర్ రాములు కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. మృతుల కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి వినయ్,గంధం పాండు,గాంధీ కాలనీ పెద్దలు బుచ్చన్న, భారన్న, పెంటన్న,గోవిందు, రాముడు,రాజా గౌడ్,మాసన్న,సలీమ్,రాములు,జనార్దన్ గౌడ్,బి.కృష్ణయ్య, పరుశరాములు,చిన్నరాములు,రాములు,ఆంజనేయులు, మల్లెపల్లె భగవంతు తదితరులు పాల్గొన్నారు.



# సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టేషన్ కంట్రోలర్స్ పదవి విరమణ



**సి కే న్యూస్, గంజి వాసుదేవ్ సికింద్రాబాద్ :** టీ జి ఎస్ ఆర్ టి సి, రతి ఫైల్ బస్ స్టేషన్, కంట్రోలర్ జిఎస్ చారి కేజీ డిపో, పి ఆర్ రెడ్డి, కంట్రోలర్ ఆర్ ఎన్ జి డిపో, మరియు ఎండి ఖలీల్, కంట్రోలర్ ఆర్ ఎన్ జి డిపో, ఎన్ ప్రభాకర్ రెడ్డి, కంట్రోలర్ ఉప్పల్ డిపో, నలుగురు కంట్రోలర్స్ పదవి విరమణ సందర్భంగా పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎస్ భీమ్ రెడ్డి డిప్యూటీ ఆర్ ఎం ( ఓ) సికింద్రాబాద్, రాణి గంజ్ డిఎం ఏ శ్రీధర్ పాల్గొని వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్ ఎం ఓ ఎస్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ కంట్రోలర్స్ గా వారి యొక్క విశిష్ట సేవలను అందించారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆర్ బి ఎస్ లో పనిచేయడం ప్రత్యేకత గా భావిస్తారని అని అన్నారు, పదవి విరమణ పొందిన తర్వాత గడిపే జీవితము ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా గడపాలని అందరి తరపున భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు, అదేవిధంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్, ఎస్ ఎం ఇంచార్జ్ డి హంసమ్మ మరియు కంట్రోలర్లు ఆర్టీసీ సిబ్బంది పాల్గొని విజయవంతముగా నిర్వహించడం జరిగినది.

# ఎమ్మిగనూరు లో వనం మనం కార్యక్రమం..




**ఎమ్మిగనూరు టౌన్,సికె న్యూస్ :**ప్రభుత్వ ఆదేశాల మేరకు వనం మనం కార్యక్రమంలో భాగంగా, ఎమ్మిగనూరు పురపాలక సంఘం పరిధిలోని నాయి బ్రాహ్మణ కాలని, సోగనూరు రోడ్డు, శివన్న నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఏరియాల్లో మొక్కలు నాటారు . కార్యక్రమంలో డి.ఈ.ఈ. నీరజ, విక్టర్ , కౌన్సిల్ సభ్యులు రామదాసు గౌడ్ , అమానుల్లా , ఇతర నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వేశపోగు వారి వివాహ వేడుకలో పాల్గొన్న దద్దాల



**హనుమంతుని పాడు సికె న్యూస్ :**
హనుమంతునిపాడు మండలం వేములపాడు గ్రామంలో వైసీపీ నాయకులు కోటేశ్వరరావు గారి ఇంట్లో శుభకార్యంలో దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువు వేశపోగు సొనియ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి, వైస్ ఎంపీపీ బత్తుల బెంజిమన్, మండల బిసి నాయకులు మద్ది తిరుపతయ్య, ఆదినారాయణ రెడ్డి,ఆకుతోట ప్రతాప్, గుంటక రమణారెడ్డి,మండల సోషల్ మీడియా కన్వీనర్ చెక్కా రామకృష్ణ, గుంటక పెద్దన్న, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,గోబ్బిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎంఎల్ కళాశాలకు నాక్ 'A' గ్రేడ్ కళాశాల గా గుర్తింపు

**ఎమ్మిగనూరు టౌన్, సికె న్యూస్ :**ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 21, 22వ తేదీలలో కళాశాలను సందర్శించిన నాక్ పీర్ టీమ్ మణిపూర్ యూనివర్సిటీ కి మాజీ వైస్ ఛాన్సలర్, డీన్ అయిన ప్రొఫెసర్ గోపాల్ కుమార్ నిరవుల ఛేత్రి, నాక్ మేంబర్ కోఆర్డినేటర్ అస్సాం రాష్ట్రం లోని తేజ్పూర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మృన్మై కుమార్ శర్మ, నాక్ మెంబర్ సారా టక్కర్ కాలేజ్ మాజీ ప్రిన్సిపల్, తమిళనాడు నుండి జాస్మిన్ మథియలగన్ విచ్చేసి కళాశాల అధ్యక్షులు డాక్టర్ కే మెహబూబ్ భాష ఆధ్వర్యంలో కళాశాలను తనిఖీ చేశారు. కళాశాలలో జరిగిన అభివృద్ధి పనులలో భాగంగా అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, మూడు అత్యాధునికమైన డిజిటల్ క్లాస్ రూమ్స్, ఎంతో అనుభవం కలిగిన క్వాలిఫైడ్, డాక్టరేట్ పొందిన లెక్చరర్లు జవహర్ నాలెడ్జ్ సెంటర్, సాంకేతిక నైపుణ్య అభివృద్ధి హబ్, వేల సంఖ్యలో పుస్తకాలు కలిగిన సెంట్రల్ లైబ్రరీ, నిరంతరం సేవలు అందించే పూర్వ విద్యార్థుల సంఘం,మ్యాథమెటిక్స్ రామానుజన్ గార్డెన్, జువాలజీ ఫిష్ పాండ్, జాతీయ సేవా పథకం, త్వరితగతిన సేవలు అందించే ఆఫీసు సిబ్బంది, క్యాంటీన్ సదుపాయం, విద్యార్థులకు త్రాగుటకు ఆర్వో సిస్టం మినరల్ వాటర్ సదుపాయం, ఆధునికమైన టాయిలెట్ సౌకర్యాలు, విద్యార్థులు




ఆడుకొనుటకు విశాలమైన గ్రౌండ్ సౌకర్యం, ఆట వస్తువులు, మంచి అనుభవం కలిగిన ఫిజికల్ డైరెక్టర్, ముఖ్యంగా అమ్మాయిలకు సెక్యూరిటీగా సీసీ కెమెరాలు నిఘాతో, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రిన్సిపల్ , లెక్చరర్ ల పర్యవేక్షణలో కళాశాలను నడుపుతున్నారని, మంచి ప్రమాణాలతో విద్యా వ్యవస్థను కొనసాగిస్తున్నందుకు, కళాశాల విద్యను ముగించుకుని బయటికి వెళ్లే విద్యార్థుల కోసం మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా, గర్వంగా ఉందని తెలియజేస్తూ,నాక్ ఆఫీస్ బెంగళూరు వారికి రిపోర్టును పంపించడం వలన వారు కళాశాలకు ఏ గ్రేడ్ ను ఇచ్చి అభినందించారు. ఇందుకుగాను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం సంతోషించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని పురస్కరించుకొని మరిన్ని సదుపాయాలు పొందాలని తెలిపారు.

# 20మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎంపీ రఘురాంరెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ,కొత్తగూడెం:** ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేదలను ఆదుకునేందుకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి లభిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్వయంగా అందజేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తూ.. తమ ప్రభుత్వ%శీ% నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలుతో అందరికీ మేలు జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ ఆండాళ్ అమ్మవారికి ప్రత్యేక ప్రజలు



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ ... 30 ఆగస్టు**
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఆలయంలో శుక్రవారం సాయంత్రం అద్దాల మండపంలో ఊం జిల్ సేవ కోలాహలంగా నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపి. ప్రత్యేకంగా కుంకుమార్చన. సువర్ణ పుష్పార్చన జరిపి సాయంత్రం అమ్మవారిని తీరువీధుల గుండా ఊరేగించి. మంగళ నిరా జనాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే మొక్కులు చెల్లిం చుకున్నారు.

# భూతపాటి వారి పరిణయ వేడుకలో పాల్గొన్న దద్దాల

**హనుమంతుని పాడు సికె న్యూస్ :**
హనుమంతునిపాడు మండలం వేములపాడు గ్రామంలో భూతపాటి దేవయ్య, సుజాతమ్మ గారి కుమారుడు ఏసుబాబు పరిణయ కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి,డాక్టర్ సిలార్ భాష ,మండల సోషల్ మీడియా కన్వీనర్ చెక్క రామకృష్ణ,ఆకుతోట ప్రతాప్,గుంటకు రమణారెడ్డి,పి.శ్రీనివాసరెడ్డి,బీసీ నాయకులు గుంటకల్



పెద్దన్న,కెనడి,కమల్,వేములపాడు ఎస్సీ నాయకులు దేవయ్య,వెలుగొండయ్య, పాస్టర్ రామయ్య,ఆదినారాయణ రెడ్డి,సర్పంచ్ మధు రెడ్డి,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు,గోబ్బిళ్ల శ్రీను,నాని తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం పరిశీలన చేసిన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,ఆగష్టు 30,**టేకులపల్లి మండలనికి మంజూరు అయినా కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ కొరుకు ముత్యాలంపాడ్ క్రాస్ రోడ్ రైతు వేదిక సమీప స్థలాన్ని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. మండల ఎలక్ట్రికల్ ఏ ఈ కి, మండలం సర్వేయర్ కి దిశ నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, రసమళ్ళ నరసయ్య, మండలం అధ్యక్షులు దేవా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ప్రసాద్, మాజీ సర్పంచ్ శివ, శంకర్, నాయకులు బీముడు రాందాస్, బానోత్ రవి, వీరభద్ర%శీ%, రాజశేఖర్, బాల, రాందాస్, ప్రేమ్, ఆలోత్ గణేష్, తులసి, బొడ్డు అశోక్, బానోత్ అశోక్. తదితరులు పాల్గొన్నారు

# ఆగస్ట్ 31వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో నాయకులు ,కార్యకర్తలు పాల్గొనాలి..

**ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జయనాగేశ్వర రెడ్డి..**



**ఎమ్మిగనూరు సికె న్యూస్ :**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నేడు ఆగస్ట్ 31వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు , కార్యకర్తలు సచివాలయ సిబ్బందితో కలిసి మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జులు ఆయా సచివాలయాల పరిధిలో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేయాలి. గ్రామాలలో, వార్డులలో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసి (టెస్ట్ మోనియల్స్) సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని, ఆగస్ట్ 31వ తేదీ మొత్తం నాయకులు, కార్యకర్తలు అందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపైనే ఉండాలని ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయనాగేశ్వర రెడ్డి కోరారు.